



# సాయి సూర్య

తెలుగు దిన పత్రిక

www.saisuryaa.com T/TG/2024/1225/9690/1229








ప్రచురణ: హైదరాబాద్, సంపుటి : 01 సంచిక : 16 ఎడిటర్ : పాలగోని రాజేష్ శుక్రవారం 07 -02-2025 పేజీలు : 8 వెల : 4-00





## గాజాను పూర్తిగా స్వాధీనం చేసుకుంటామనలేదు

- కేవలం నిర్మాణ పనులకు మాత్రమే చేస్తామన్నాం

-విమర్శల నేపథ్యంలో శ్వేతసౌదం వివరణ

2లో



## డంప్‌యార్డుతో ప్రజల ఆరోగ్యానికి చేటు

- అటవీ ప్రాంతాన్ని కాలుష్యం చేస్తే ఊరుకోం
- బిఆర్ఎస్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి

2లో



## జైలులో దస్తగిరి బెదిరింపులు

విచారణకు ఆదేశించిన ప్రభుత్వం

2లో



# స్థానిక ఎన్నికల్లో

## విజయమే లక్ష్యంగా దూసుకెళ్లాలా

- బిసి కులగణన, ఎస్సీ వర్గీకరణలపై ప్రజలకు వివరించాలి
- విపక్షాల విమర్శలను ధీటుగా తిప్పికొట్టాల్సిందే
- స్థానిక ఎన్నికల్లో ఏకగ్రీవాలపై దృష్టి సారించంది
- సమస్యలు ఉంటే నేరుగా నాతో చెప్పకోండి
- సిఎల్పి భేటీలో ఎమ్మెల్యేలకు సిఎం రేవంత్ దిశానిర్దేశం



హైదరాబాద్,**సూర్యటుడే న్యూస్** స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కొత్త, పాత నేతలు సమన్వయంతో సాగాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జి దీపాదాస్ మున్షీ కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం చేశారు. నియోజకవర్గాల్లో కొత్త పాత నేతలు సమన్వయంతో సాగితేనే స్థానిక సంస్థల్లో పాగా వేయగలమని సూచించారు. కామారెడ్డి డిక్లరేషన్ కు అనుగుణంగా బీసీ కులగణన చేపట్టామని, ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతా చేస్తున్నాయని, వాటిని తిప్పికొట్టేందుకు ఉత్తర తెలంగాణలో భారీ బహిరంగ సభకు ప్లాన్ చేద్దామని సూచించారు

మిగతా 2లో

# యూజిసి నిబంధనలు

## దేశ సంస్కృతిపై దాడి

ఆర్ఎస్ఎస్ భావజాల జొప్పించే ప్రయత్నం

డిఎంకె ఆందోళనలో రాహుల్ విమర్శలు



న్యూఢిల్లీ,**సూర్యటుడే న్యూస్**

: యూజీసీ ముసాయిదా విద్యాపరమైన చర్య మాత్రమే కాదని, ఇది మన చరిత్ర, సంప్రదాయం, సంస్కృతి, భాషలపై దాడి చేసేందుకు ఆరెస్సెస్ చేస్తున్న ప్రయత్నం అని కాంగ్రెస్ ఎంపి, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. ఇదే విషయాన్ని తాను కొంతకాలంగా చెబుతున్నానని అన్నారు. ఈ దేశంలో ఒకే చరిత్ర, ఒకే సంప్రదాయం, ఒకే భాష విధించాలనే ఆలోచనతోనే వారు రాజ్యాంగంపై దాడి చేస్తున్నారని అన్నారు. వివిధ రాష్ట్రాల విద్యా వ్యవస్థపై వారు చేస్తున్న ఈ ప్రయత్నం తమ ఎంజెడాను ముందుకుతీసుకెళ్లేందుకే అని రాహుల్ విమర్శించారు. యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ ప్రవేశపెట్టిన నూతన ముసాయిదా నిబంధనలు భాజపాయేతర రాష్ట్రాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్న

మిగతా 2లో

## విసిల నియామకంలో యూజిసి పెత్తనం సరికాదు

- విద్యార్థుల ప్రయోజనాలకు ఇది విఘాతం
- కేంద్రమంత్రికి కెటిఆర్ వినతి పత్రం అందచేత
- ఎన్‌హెచ్ 365 పొడిగించాలని గడ్కరీకి కెటిఆర్ వినతి

2లో



# సరికొత్తగా పరీక్ష పై చర్చా కార్యక్రమం

- ఫిబ్రవరి 10న ఢిల్లీ భారత్ మండపం వేదిక


-ప్రధానితో పాటు దీపికా పడుకోనే జగ్గీవాసుదేవ్ తదితరుల రాక



న్యూఢిల్లీ,**సూర్యటుడే న్యూస్**

విద్యార్థుల్లో పరీక్షలంటే భయాన్ని పోగొట్టేందుకు ప్రధానమంత్రి ఏటా 'పరీక్షా పే చర్చ' కార్యక్రమాన్ని నిర్వహిస్తోన్న మోడీ...ఈ ఏడాది కూడా ఫిబ్రవరి 10న దిల్లీలోని భారత్ మండపం టౌన్ హాల్‌లో ఏర్పాటుచేశారు. అయితే, ఎప్పటి మాదిరిగా కాకుండా ఈసారి 'పరీక్షా పే చర్చ 2025 ను కొత్త ఫార్మాట్‌లో సరికొత్తగా నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. ఈ ఏడాది ప్రధాని మోదీతో పాటు బాలీవుడ్ నటీనటులు, ఇతర రంగాల ప్రముఖులు కూడా ఇందులో పాల్గొనున్నట్లు అధికారులు వెల్లడించారు.సద్గురు జగ్గీ వాసుదేవ్, నటీనటులు దీపికా పదుకొణె , విక్రాంత్ మస్సే, భూమి పడ్నేకర్, దిగ్గజ బాక్సర్ మేరీ కోమ్, పారా అథ్లెట్ అవని లేఖరా, రచయిత రుజుతా దివేకర్, ఎడెల్‌వీస్ మ్యూచువల్ ఫండ్ సీఈఓ రాధికా గుప్తా, మానసిక నిపుణురాలు సోనాలీ సబర్వాల్,





2లో

## రాజకీయాల్లో వ్యక్తిత్వం ముఖ్యం

విజయసాయి రాజీనామాపై జగన్

# కులగణనపై

## విపక్షాల విమర్శలు తిప్పికొట్టాలి

పార్టీ నిర్మాణం, పథకాల అమలుపై పరిపూర్ణంగా చర్చించాం

- పీసీసీ కార్యవర్గం రూపకల్పనపై సలహాలు తీసుకున్నాం
- ఈ నెలలోనే రెండు భారీ బహిరంగ సభలు నిర్వహిస్తాం
- పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ వెల్లడి



మిగతా 2లో

హైదరాబాద్,**సూర్యటుడే న్యూస్**

కులగణనపై విపక్షాలు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని వాటిని తిప్ఇకొట్టాలని కాంగ్రెస్ నిర్ణయించిందని పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. విపక్షాల దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని ఎమ్మెల్యేలకు సూచించామని అన్నారు. పీసీసీ కార్యవర్గం రూపకల్పనపై సలహాలు తీసుకున్నట్లు వెల్లడించారు. పార్టీ నిర్మాణం, పథకాల అమలుపై పరిపూర్ణంగా చర్చించాం. రాష్ట్ర ఆదాయం, అప్పులు, వ్యయంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించాం. ఫిబ్రవరిలో రెండు భారీ బహిరంగ సభలు నిర్వహిస్తాం. బహిరంగ సభలకు అధిష్ఠానం నేతలను ఆహ్వానించేందుకే దిల్లీ వెళ్తున్నాం.

సాయి సూర్య
తెలుగు దిన పత్రిక
శుక్రవారం 07 ఫిబ్రవరి 2025

# స్థానిక ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా దూసుకెళ్లాలా

(మొదటి పేజి (తరువాయి)

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తన ప్రాభవాన్ని నిలబెట్టుకోవాలని, ప్రతీ స్థాయిలో విజయాన్ని సాధించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యేలకు స్పష్టమైన దిశానిర్దేశం ఇచ్చారు. అలాగే సమస్యలపై ఎమ్మెల్యేలు నేరుగా తనను కలుసుకోవచ్చని అన్నారు. గురువారం హైదరాబాద్‌లోని ఎంసీహెచ్ఆర్డిలో జరిగిన కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు కోసం పార్టీ బలోపేతానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని, ఇందుకోసం ఎమ్మెల్యేలు పూర్తి స్థాయిలో పనిచేయాలని సూచించారు. ముఖ్యంగా గ్రామాల్లో కాంగ్రెస్ బలాన్ని పెంపొందించేందుకు గ్రామీణ ప్రాంతాల్లో అధిక సంఖ్యలో ఏకగ్రీవ విజయం సాధించే బాధ్యత ఎమ్మెల్యేలదేనని స్పష్టం చేశారు. ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకు నిదర్శనంగా అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని సూచించారు. ముఖ్యంగా గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణం, ఆలయాల అభివృద్ధి, వివిధ నిర్మాణాలకు అనుమతులు మంజూరు చేయడం, నిధుల కేటాయింపు కోసం



తక్షణమే సంబంధిత మంత్రులను కలవాలని సూచించారు. స్థానిక సంస్థల పదవుల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సీఎం స్పష్టం చేశారు. ఇది పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా ఉండేలా, బీసీ వర్గాలకు న్యాయం జరిగేలా చూడాలని ఎమ్మెల్యేలను ఆదేశించారు. బీసీ నాయకత్వాన్ని ముందుకు తేవడానికి, వారికి అధికారంలో మద్దతుగా నిలిచేందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని సీఎం పేర్కొన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల విజయమే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో మరింత దృఢంగా నిలిచేలా చేస్తుందని, అందుకే ప్రతి నియోజకవర్గం స్థాయిలో సమర్థవంతమైన ఎన్నికల ప్రణాళికలు రూపొందించాలన్నారు. ప్రజలకు చేరువగా ఉంటూ ప్రభుత్వ పథకాలను గట్టిగా ప్రచారం చేయాలని ఎమ్మెల్యేలకు సూచించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు పార్టీ విజయానికి శ్రమించాలని,



ముఖ్యంగా గ్రామీణ స్థాయిలో పార్టీ బలోపేతానికి ప్రాధాన్యత ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. బీసీ కులగణను శాస్త్రీయంగా చేపట్టామని, దీనిపై ప్రతిపక్షాలు లేనిపోని అపోహలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నాయని, ప్రతి ఎమ్మెల్యే నియోజక వర్గాల స్థాయిలోనే కౌంటర్ అటాక్ చేయాలని సూచించారు. అదే విధంగా ఎస్సీ వర్గకరణకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని, చెప్పామని, దానిని అమలు చేసి చూపామని అన్నారు. ఎస్సీ వర్గీకరణను వివరించేందుకు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో భారీ బహిరంగ సభ నిర్వహించాలని ఈ మేరకు సమావేశంలో నిర్ణయించారని సమాచారం. దీంతో పాటు ఎమ్మెల్సీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపైనా చర్చ జరిగింది. ఎమ్మెల్యేలు ఏమైనా సమస్యలుంటే తన వద్దకు వచ్చి నేరుగా చెప్పుకోవచ్చని సీఎం చెప్పారు. ప్రభుత్వం అమలు చేసిన పథకాలను, గ్యారెంటీలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని అన్నారు.

# డంప్‌యార్డుతో ప్రజల ఆరోగ్యానికి చేటు

సంగారెడ్డి,ఫిబ్రవరి6 రాష్ట్ర ప్రభుత్వం ప్యారానగర్‌లో 150 ఎకరాల్లో ఎర్పాటు చేయనున్న డంప్ యార్డుని వ్యతిరేకిస్తున్నామని, డంప్ యార్డ్‌తో అక్కడ అడవి మొత్తం కాలుష్యం అవుతుందని ఎమ్మెల్యే సునీత లక్ష్మా రెడ్డి అన్నారు. డంప్ యార్డ్‌కు వ్యతిరేకంగా కలెక్టరేట్ వద్ద నిరసన తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ క్యాంప్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. నల్లవల్లి, ప్యారానగర్ ప్రాంతంలో మంచి పంటలు పండే భూములు ఉన్నాయి. పోలీసుల పహారాలో డంప్ యార్డ్ నిర్మాణం చేస్తున్నారని మండిపడ్డారు. మరో లగచర్ల మాదిరిగా ఇక్కడ పోలీసుల ఒత్తిళ్లు ఉన్నాయి. పచ్చటి అటవీ ప్రాంతాన్ని నాశనం చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం పూనుకుందని మండిపడ్డారు. నల్లగొండ జిల్లాలో ఫ్లోరైడ్ మాదిరిగా నల్లవల్లి ప్రాంత వాసులకు అనారోగ్య సమస్యలు వస్తాయి. కోర్టు నుంచి ఆదేశాలు ఉన్నా.. అధికారులు పట్టించుకోవడంలేదన్నారు. రాత్రికి రాత్రి పనులు చేస్తున్నారు. కోర్టు ఆర్డర్ ఉన్నా లెక్కచేయటం లేదన్నారు. అటవీ ప్రాంతంలో రాత్రి సమయాల్లో వందల సంఖ్యలో చెత్త లారీలు వస్తాయి. దానివల్ల ప్రమాదాలు జరుగుతాయి.

150 ఎకరాల్లో డంప్‌కి బదులుగా ఏదైనా పరిశ్రమ పెడితే మేము అభినందిస్తా మన్నారు. నిరసన కార్యక్రమంలో అరెస్ట్ చేసిన రైతులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రైతులను అరెస్ట్ చేయడమే ప్రజా ప్రభుత్వమా? అని నిలదీశారు. డంప్ యార్డుని వెంటనే ఆపాలి. రైతులకు ఉపయోగపడే కార్యక్రమాలు చేయాలన్నారు. రైతులకు మద్దతు ఇవ్వడానికి వెళ్తే నన్ను కూడా అరెస్ట్ చేశారు.

పోలీస్ నిర్బంధాల మధ్య యార్డ్ నిర్మాణం జరుగుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అటవీ అధికారులు యార్డ్ నిర్మాణానికి ఏ విధంగా అనుమతులు ఇచ్చారని ప్రశ్నించారు? రైతులకు రోడ్స్ వేస్తాం అంటే అనుమతులు ఇవ్వలేదు. డంప్ యార్డుకు ఏ విధంగా అనుమతులు ఇస్తారు. వెంటనే అనుమతులు రద్దు చేయాలని ఆమె డిమాండ్ చేశారు.

# గాజాను పూర్తిగా స్వాధీనం చేసుకుంటామనలేదు

వాషింగ్టన్,ఫిబ్రవరి6 గాజాను స్వాధీనం చేసుకొని అభివృద్ధి చేస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించడం సర్వత్రా సంచలనం సృష్టించింది. దీనికితోడు అక్కడి పాలస్తీనా వాసులను శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు తరలించేస్తామని బాంబు పేల్చారు. దీనిని పలు వర్గాలు తీవ్రంగా వ్యతిరేకించడంతో అమెరికా నాలుక కరుచుకుంది. దీనిపై వివరణ ఇచ్చుకుంది. ముఖ్యంగా మిత్ర దేశాలైన సౌదీ, జోర్డాన్‌లు కూడా దీనిని వ్యతిరేకించాయి. దీంతో అమెరికా ప్రభుత్వం నష్టనివారణ చర్యలు చేపట్టింది. తాజాగా శ్వేతసౌధం ప్రతినిధి కారోలైన్ లెవెట్టి దీనిపై స్పందిస్తూ ట్రంప్ వ్యాఖ్యల అర్థాన్ని వివరించారు. తాత్కాలికంగా మాత్రమే వారిని ఇతర ప్రాంతాలకు మారుస్తామని చెప్పారు. 'ట్రంప్ దీనిని చాలా స్పష్టంగా చెప్పారు. పాలస్తీనా శరణార్థులకు ఈ ప్రాంతంలో మా మిత్రదేశాలైన ఈజిప్ట్, జోర్డాన్‌లు ఆశ్రయం ఇస్తాయని ఆశిస్తున్నాను. అప్పుడే వారి ఇళ్లను మేము పునర్‌నిర్మించగలం. ఈ విషయంలో ఇప్పటికే అధ్యక్షుడు ఓ స్పష్టతనిచ్చారు. వారిని తాత్కాలికంగా మాత్రమే గాజా నుంచి బయటకు తరలిస్తారు. ఆ ప్రదేశం మొత్తం శిథిల భవనాలతో నిండిపోయింది. ప్రస్తుతం ఆ ప్రదేశం మనుషులకు నివాసయోగ్యం కాదు. ఇలాంటి పరిస్థితుల్లో వారిని అక్కడే ఉండాలనడం దారుణం. అదే సమయంలో అమెరికా దళాలు అక్కడికి వెళ్ల కూడదన్న దానికి ట్రంప్ కట్టుబడి లేరు. గాజా పునర్నిర్మాణంలో అమెరికా భాగం కావాలని బలంగా కోరుకుంటున్నారు. ఈ ప్రాంతంలో స్థిరత్వాన్ని కొనసాగించాలనుకొంటున్నారు. అలాగని అమెరికా ప్రజల సొమ్మును ఇక్కడ పెట్టుబడిగా పెడతారని అర్థం కాదు. ట్రంప్ ఈ ప్రపంచంలోనే అత్యుత్తమ డీల్ మేకర్. ఈ ప్రాంతంలోని మా భాగస్వాములతో ఆయన ఓ ఒప్పందం చేసుకొంటారు' అని ఆమె వెల్లడించారు. బందీలు మొత్తాన్ని విడిపించడానికి అమెరికా కట్టుబడి ఉందని ఆమె పునరుద్ఘాటించారు. గాజా నియంత్రణను మరోసారి హమాస్ చేతికి వెళ్లనీయమని తేల్చిచెప్పారు. గాజాలో పరిస్థితిపై చర్చించడానికి ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు మంగళవారం ట్రంప్‌తో భేటీ అయ్యారు. అనంతరం ఇద్దరూ శ్వేతసౌధంలో సంయుక్తంగా విలేకరులతో మాట్లాడారు. గాజాలో ఉన్న దాదాపు 20 లక్షల మంది పాలస్తీనావాసులంతా పశ్చిమాసియాలోని వేరే ఏదైనా ప్రాంతానికి వెళ్లి శాశ్వతంగా స్థిరపడితే గాజా ప్రాంతానికి అమెరికా బాధ్యత తీసుకుని, దాన్ని పునర్నిర్మించాలని భావిస్తున్నట్లు చెప్పారు.

# ఇమ్మిగ్రేషన్ చట్టాలను అమలు చేస్తున్నాం

న్యూఢిల్లీ,ఫిబ్రవరి6 తమదేశంలో అక్రమంగా ఉంటున్న భారత వలసదారులను వెనక్కి పంపడంపై అమెరికా స్పందించింది. తమ దేశం, ప్రజల భద్రత కోసం ఇమ్మిగ్రేషన్ చట్టాలను అమలు చేయడం అత్యంత ఆవశ్యకమని, అది తమ విధానమని పేర్కొంది. ఆ విమాన ప్రయాణం గురించి ఇంతకుమించి ఏం చెప్పలేమని వ్యాఖ్యానించింది. ఈ మేరకు భారత్‌లోని యూఎస్ దౌత్యకార్యాలయ ప్రతినిధి మాట్లాడారు. భారత్‌కు చెందిన 104 మంది అక్రమ వలసదారులతో అమెరికా నుంచి బయలుదేరిన సైనిక విమానం బుధవారం అమృత్‌సర్‌కు చేరుకున్న సంగతి తెలిసిందే. నిన్న మధ్యాహ్నం శ్రీ గురు రాందాస్ జీ అంతర్జాతీయ విమానాశ్రయంలో సీ–17 గ్లోబ్‌మాస్టర్ విమానం దిగింది. ఇందులో హరియాణా, గుజరాత్, పంజాబ్, మహారాష్ట్ర, ఉత్తర్ ప్రదేశ్.. తదితర రాష్ట్రాలకు చెందినవారు ఉన్నారు.

# విసిల నియామకంలో యూజిసి పెత్తనం సరికాదు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి6 యూజీసీ నూతన మార్గదర్శకాలపై తమ అభిప్రాయాలను కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు నివేదించినట్లు మాజీ మంత్రి, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలిపారు. ఈ మేరకు ఆయన దిల్లీలో మీడియాతో మాట్లాడారు. తమ అభిప్రాయాలను తెలియజేసేందుకు కేంద్ర మంత్రిని కలిసినట్లు చెప్పారు. రాష్ట్ర వర్సిటీల్లో సెర్చ్ కమిటీల బాధ్యతను గవర్నర్‌కు అప్పగించేలా నిబంధనలు రూపొందించారన్నారు. సమాఖ్య స్ఫూర్తిని దెబ్బతీసేలా కొత్త మార్గదర్శకాలు తీసుకొచ్చారని పేర్కొన్నారు. 'నూతన నిబంధనల వల్ల ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ విద్యార్థులకు నష్టం జరుగుతుంది. గవర్నర్ల ద్వారా వర్సిటీలను కేంద్రం అధీనంలోకి తీసుకోవాలనుకుంటున్నారు. యూజీసీ నిబంధనల అభ్యంతరాలపై 6 పేజీలతో నివేదిక ఇచ్చాం. సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా నిర్ణయం తీసుకోవద్దని విన్నవించాం. మరోవైపు ఎన్‌హెచ్–365బి రహదారిని పొడిగించాలని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని కోరామని



కేటీఆర్ తెలిపారు. కటిఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ నేతల బృందం ఢిల్లీలో కేంద్రమంత్రులను కలిసింది. యూజీసీ ముసాయిదా నిబంధనలపై కేంద్రానికి బీఆర్ఎస్ నేతలు కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు వినతిపత్రం సమర్పించింది. ఆ తర్వాత 365బీ జాతీయ రహదారిని సూర్యాపేట–సిరిసిల్ల రహదారిని కోరుట్ల వరకు విస్తరించాలంటూ నితిన్ గడ్కరీని కోరింది. అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. యూజీసీ నిబంధనల పేరుతో రాష్ట్రాల హక్కులను హరిస్తున్నారని ఆరోపించారు. నూతన నిబంధనలతో విద్యార్థులకు నష్టం జరుగుతుందన్నారు. మా అభిప్రాయాలు తెలియజేసేందుకు కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను కలిసినట్లు తెలిపారు. రాష్ట్ర విశ్వవిద్యాలయాల్లో వీసీల నియామకానికి సంబంధించిన సెర్చ్ కమిటీల బాధ్యతను రాష్ట్ర గవర్నర్ల ద్వారా కేంద్రం నియంత్రించడం రాజ్యాంగ స్ఫూర్తికి

# సరికొత్తగా పరీక్ష పై చర్చా కకార్యక్రమం

(మొదటి పేజి (తరువాయి)

ఫుడ్ ఫార్మర్ రేవంత్ హిమత్‌సింగ్కా, టెక్నికల్ గురూజీ గౌరవ్ చౌధరీ వంటి ప్రముఖుల పాడ్‌కాస్ట్ ఎపిసోడ్స్‌ను ప్రదర్శించనున్నారు. వీరు తమ అనుభవాలను విద్యార్థులతో పంచుకుని వారిలో స్ఫూర్తి నింపనున్నారు. పరీక్షా పే చర్చ కోసం గతేడాది డిసెంబర్ 14న రిజిస్ట్రేషన్లు ప్రారంభం కాగా... జనవరి 24 ఉదయం 10గంటల వరకు వరకు దేశవ్యాప్తంగా 9.72 లక్షల మంది విద్యార్థులు, 1.01లక్షల మంది టీచర్లు, 24,289 మంది తల్లిదండ్రులు రిజిస్టర్ అయినట్లు అధికారులు వెబ్‌సైట్‌లో పేర్కొన్నారు. ఈ ఈవెంట్‌లో పాల్గొనేందుకు 2500 మందిని ఎంపిక చేస్తారు. వారికి కేంద్ర విద్యాశాఖ నుంచి పీపీసీ కిట్‌లు అందిస్తారు. పరీక్షా పే చర్చలో పాల్గొనేవారిని ఎంపిక చేసేందుకు ఆన్‌లైన్ మల్టిపుల్ ఛాయిస్ ప్రశ్నలతో ఓ పోటీ నిర్వహిస్తారు. ఎంపికైన విద్యార్థులు ప్రధానితో నేరుగా జరిగే చర్చా కార్యక్రమంలో పాల్గొంటారు. విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు మోదీ సమాధానమిస్తారు. విద్యార్థులకు తగిన సూచనలు చేస్తారు.

# యూజిసి నిబంధనలు దేశ సంస్కృతిపై దాడి



(మొదటి పేజి (తరువాయి)

సంగతి తెలిసిందే. ఈనేపథ్యంలో ముసాయిదాకు వ్యతిరేకంగా డీఎంకే విద్యార్థి విభాగం గురువారం దిల్లీలో జంతర్ మంతర్ వద్ద నిరసనలకు దిగింది. ఈ నిరసనలో డీఎంకే ఎంపీ కనిమొళి కరుణానిధితో పాటు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, సమాజ్‌వాది పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్ పాల్గొన్నారు. యూజీసీ ప్రవేశపెట్టిన ముసాయిదాను తాము వ్యతిరేకిస్తున్నట్లు అఖిలేశ్ యాదవ్ తెలిపారు. ఈ నూతన విధానం యూనివర్సిటీలను పారిశ్రామికవేత్తలకు అప్పగించే కుట్రగా ఆయన పేర్కొన్నారు. ఈ విధానానికి తాము ఎప్పటికీ మద్దతు ఇవ్వబోమన్నారు. వర్సిటీలు, కళాశాలల్లో అధ్యాపకులు. అందులోని పలు అంశాలు బాగా వివాదాస్పద మవుతున్నాయి. ఇప్పటివరకు విశ్వవిద్యాలయాల అధిపతులైన ఉపకులపతుల నియామకం రాష్ట్ర ప్రభుత్వ అధికార పరిధిలో ఉంది. నూతన ముసాయిదా ప్రకారం ఆ అధికారం ఛాన్సలర్లుగా ఉన్న గవర్నర్ల చేతుల్లోకి వెళ్తుంది. ఈ మార్పును భాజపాయేతర రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్రంగా నిరసిస్తున్నాయి. తమిళనాడు, కేరళ వంటివి ఈ ముసాయిదాను వ్యతిరేకిస్తూ చట్టసభల్లో తీర్మానం కూడా చేశాయి.

# రాజకీయాల్లో వ్యక్తిత్వం ముఖ్యం

అమరావతి,ఫిబ్రవరి6: వైకాపాను వీడిన రాజ్యసభ ఎంపీలపై ఆ పార్టీ అధ్యక్షుడు జగన్ స్పందించారు. రాజకీయాల్లో వ్యక్తిత్వం, విశ్వాసం ముఖ్యమన్నారు. ప్రలోభాలకు లొంగో, భయపడో వ్యక్తిత్వం తగ్గించుకుంటే ఎలా.. అని ప్రశ్నించారు. విజయసాయిరెడ్డి సహా పార్టీ నుంచి వెళ్లిపోయిన అందరికీ ఇదే వర్తిస్తుందన్నారు. ఇంకా ఒకరో.. అరో వెళ్లిపోయేవాళ్లుంటే వాళ్లకైనా అంతేనని వ్యాఖ్యానించారు.

వైకాపా నేడు ఉందంటే అది నాయకుల వల్ల కాదని చెప్పారు. ఇటీవల విజయసాయిరెడ్డి వైకాపా ప్రాథమిక సభ్యత్వానికి, ఎంపీ పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. రాజకీయాల నుంచి పూర్తిగా వైదొలుగుతున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ నేపథ్యంలో జగన్ స్పందించారు.

# జైలులో దస్తగిరి బెదిరింపులు

అమరావతి,ఫిబ్రవరి6 :వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో అప్రూవర్‌గా మారిన షేక్ దస్తగిరిని కడప జైలులో బెదిరించటం, ప్రలోభపెట్టిన ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. విచారణ అధికారిగా రాజమండ్రి సెంట్రల్ జైలు సూపరింటెండెంట్ రాహుల్‌ను నియమించింది. శుక్రవారం ఉదయం కడప జైలులో దస్తగిరిని విచారణ అధికారి ప్రశ్నించనున్నారు. అనంతరం చైతన్యరెడ్డి, ప్రకాశ్‌రెడ్డిని విచారణకు పిలవనున్నారు. శుక్రవారం, శనివారం కడప జైలులో విచారణ కొనసాగనుంది. దస్తగిరి ఫిర్యాదుతో ఇప్పటికే.. వివేకా హత్య కేసులో నిందితుడైన దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డి కుమారుడు డా.దేవిరెడ్డి చైతన్యరెడ్డితో పాటు కడప కేంద్ర కారాగారం సూపరింటెండెంట్ ఐఎన్ఎస్ ప్రకాశ్, జమ్మలమడుగు డీఎస్పీ నాగరాజు, ఎర్రగుంట్ల సీఐ ఈశ్వరయ్యలపై కేసు నమోదైంది. అక్రమ నిర్బంధం, ఆయన భార్య పలుమార్లు చెప్పినా వైకాపా అధికారంలో ఉండటంతో కేసు నమోదవలేదు. ఆనాటి ఘటనపై దస్తగిరి రెండు రోజుల కిందట ఫిర్యాదు చేశారు. దీంతో పులివెందుల అర్బన్ పోలీసుస్టేషన్‌లో ఫిబ్రవరి 5న కేసు నమోదైంది.

# కులగణనపై విపక్షాల విమర్శలు తిప్పికొట్టాలి

(మొదటి పేజి (తరువాయి)

ఎమ్మెల్యేలు డిన్నర్ సమావేశాలు నిర్వహించుకోవటం తప్పేమీ కాదని కూడా అన్నారు. సీఎల్పీ సమావేశం ముగిసిన అనంతరం పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ మీడియాతో మాట్లాడారు. ఈ భేటీలో స్థానిక సంస్థల ఎన్నికలు, ఎస్సీ వర్గీకరణ, కులగణన సర్వే, బడ్జెట్ అంశాలపై ప్రధానంగా చర్చించామని తెలిపారు.'స్థానిక సంస్థల ఎన్నికల వ్యూహం, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై చర్చించాం. సమావేశంలో ఎమ్మెల్యేలు కూడా వారి అభిప్రాయాలు చెప్పారు. పథకాలను ప్రజలకు వివరించాలని సీఎం సూచించారు. సుమారు మూడు గంటలకు పైగా సుదీర్ఘంగా జరిగిన ఈ సమావేశంలో పలు అంశాలను చర్చించామని అన్నారు. ఈ క్రమంలో సమావేశంలో చర్చించిన అంశాల గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. రాహుల్ గాంధీ ఆశయం మేరకు పరిపూర్ణంగా సర్వే చేసి ఎవరు ఎంత సంఖ్యలో ఉన్నారో తేల్చామని అన్నారు.

సాయి సూర్య తెలుగు దిన పత్రిక
శుక్రవారం 07 ఫిబ్రవరి 2025

# నిబంధనలకు విరుద్ధంగా వైద్యం చేసే కఠిన చర్యలు

### జిల్లా వైద్యాధికారి డా.వెంకటేశ్వరరావు



తుర్కయంజాల్, సూర్య టుడే :ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పరిధి దాటి ఆర్ఎంపిలు వైద్యం చేస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా వైద్యాధికారి డా.వెంకటేశ్వరరావు హెచ్చరించారు.గురువారం ఇబ్రహీంపట్నం మండలం పోల్కంపల్లి గ్రామంలో ఆర్ఎంపి స్థాయికి నుంచి వైద్యం చేస్తున్నారన్న సమాచారంతో జిల్లా వైద్యాధికారి తనిఖీలు చేపట్టి కాలం చెల్లిన మందులు, సిరంజిలు, స్టిచ్చింగ్ సామగ్రి, మరికొన్ని నిషేధిత మందులు స్వాధీనం చేసుకున్నారు. అర్హతలు లేకున్నా అబార్షన్,చిన్న పిల్లలకు, గర్భిణులకు చికిత్స చేస్తున్నారని గుర్తించారు. పూర్తి స్థాయిలో విచారణ జరిపిన అనంతరం చర్యలు తీసుకుంటామని క్లినిక్ ను చేశారు. డాక్టర్ శ్రీనివాస్ సరిత తదితరులు ఉన్నారు.

## నేడు మిషన్ పరివర్తన్ యువ తేజం కబడ్డీ పోటీలు ప్రారంభం

### చింతపల్లి సబ్ ఇన్స్పెక్టర్ బి. యాదయ్య



చింతపల్లి, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 6

నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు మిషన్ పరివర్తన్ - యువతేజం కబడ్డీ పోటీలు నిర్వహించడం జరుగుతోంది. ఈ నేపథ్యంలో చింతపల్లి మండలం లోని యువతకు నిర్వహిస్తున్న కబడ్డీ పోటీలను తేది 07.02. 2025 రోజున ఉదయం 09:00 కు చింతపల్లిలోని సాయిబాబా మందిరం ఎదురుగా ఉన్న మైదానంలో ప్రారంభించబడతాయని చింతపల్లి ఎస్సై బి యాదయ్య తెలిపారు. కావున క్రీడాకారులు, క్రీడ అభిమానులు హాజరు కావాలని ఆయన కోరారు.

## ఘనంగా డాక్టర్ వేణుధ రెడ్డి జన్మదిన వేడుకలు



కొండమల్లేపల్లి సాయి సూర్య న్యూస్ టుడే ఫిబ్రవరి 6

మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో టిపిసిసి సభ్యులు పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. చౌరస్తాలో పలు గ్రామాలలో మండల కేంద్రంలో వేణుధర్ రెడ్డి అభిమానులతో కలిసి కేక్ కటింగ్ చేసి తదనంతరం పేద ప్రజలకు పండ్ల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమన్ రెడ్డి, టౌన్ అధ్యక్షులు కైసర్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్లు, వార్డు సభ్యులు,యువజన కాంగ్రెస్ నాయకులు,ఎన్ ఎస్ వయు ఐ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కల్పవల్లి స్కాలర్షిప్స్ కొండమల్లేపల్లి జెడ్పిహెచ్ఎస్ లో అందజేత



కొండమల్లేపల్లి సాయి సూర్య న్యూస్ టుడే ఫిబ్రవరి 6 కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొండమల్లేపల్లి లో నెల్లి ఫౌండేషన్ హైదరాబాద్ వారి సహకారంతో కల్పవల్లి స్కాలర్షిప్ చెక్కులను పాఠశాల హెడ్మాస్టర్ విద్యార్థినిలకు అందజేసి , వారి సేవలను కొనియాడి, విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జనార్ధన్ రెడ్డి, సైదా నాయక్, అశోక్ కుమార్, జాను నాయక్, సరస్వతి, నీరజ,శ్రీనివాస్ , సుధాకర్, నరసింహ తదితరులు పాల్గొన్నారు

# ఆడపిల్ల చదువు అవనికి వెలుగు

### డిప్యూటీ తాసిల్దార్ తారకరామన్.




మర్రిగూడ, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 6 ఆడపిల్ల చదువు అవనికి వెలుగు అని డిప్యూటీ తాసిల్దార్ తారకరామన్ అన్నారు. గురువారం మర్రిగూడ మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల డిప్యూటీ తాసిల్దార్ తారకరామన్ హాజరయ్యారు సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థినిలు ఉన్నత లక్ష్యం చేరాలంటే కష్టపడి చదవాలని, పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చని ఆమె అన్నారు.

గత నాలుగు సంవత్సరాల నుండి పి ఆర్ ఆర్ ఫౌండేషన్ విద్యాభివృద్ధి కోసం ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడంతో పాటు సామాజిక అంశాల పైన ఎప్పటికప్పుడు వర్తిస్తూ ప్రజలను చైతన్యం చేయడం సంతోషమని ఉన్న పరిస్థితిలో కోట్ల రూపాయలు సంపాదించినా సేవా కార్యక్రమంలో అరుదుగా ఉంటారని తన దగ్గర డబ్బులు , ఆస్తులు లేకుండా సేవే లక్ష్యం అనే ఆలోచనతో ముందుకెళ్తున్న పి ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చెల్లం పాండురంగారావు లాంటివారు అరుదుగా ఉంటారని ఆమె అన్నారు ఆడపిల్లలు దేనిలో తక్కువ కాదని ఇప్పటి పరిస్థితుల్లో చదువుతోపాటు ఇతర రంగాల్లో విజయాలు సాధిస్తున్నది ఆడపిల్లలేనని ఒక సావిత్రిబాయి పూలే మదర్ థెరిసా లాంటి వారిని ఆదర్శంగా తీసుకొని ఎంతటి కఠినమైన పరిస్థితులు ఎదురైనా మనం అనుకున్న లక్ష్యాన్ని చేరాలని ఆమె విద్యార్థినులకు సూచించారు. ఈ సృష్టిలో అన్ని పాత్రలు పోషిస్తూ సృష్టికి మూలంగా నిలిచిన ఆడపిల్లలు నేటి తరానికి పూర్తిగా నిలవాలని దానికోసం ఏకాగ్రతతో చదివి మంచి మార్కులు సాధించి మారుమూల గ్రామాల నుండి వచ్చిన మనం తల్లిదండ్రుల కలలను మన మన గ్రామానికి మనం చదువుకున్న పాఠశాలకు గురువులకు మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చిపెట్టే విధంగా మన జీవితం ఉండాలని దాని కోసం ఎలాంటి విష సంస్కృతి చెడు ఆలోచనలకు రావుని ఇవ్వకుండా ముందుకు సాగాలని ఆమె అన్నారు పి ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చేల్లం పాండురంగారావు భవిష్యత్తులో కూడా మరెన్నో కార్యక్రమాలు చేపట్టాలని విద్యార్థి దశ నుండి మార్పు జరగాలని తను పెట్టుకున్న లక్ష్యం గొప్పదని ఇకముందు పి ఆర్ ఆర్ ఫౌండేషన్ నిర్వహించి విద్యాభివృద్ధి కార్యక్రమాల్లో నా వంతు పూర్తి ప్రోత్సాహం ఉంటుందని పి ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చేల్లం పాండురంగారావు పెట్టుకున్న ఆశయం నెరవేరాలని ఆశిస్తున్నానని ఆమె అన్నారు. అనంతరం డిప్యూటీ తాసిల్దార్ ఫౌండేషన్ చైర్మన్ ఇన్చార్జి ప్రిన్సిపల్ చేతుల మీదుగా విద్యార్థినిలకు స్టడీ మెటీరియల్ లాస్ట్ మినిట్ రివిజన్ బుక్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# సాయిసన్నిధి లో శ్రీ లలితా సహస్రనామ శతకోటి పారాయణ మహాయజ్ఞం

### గిన్నిస్ బుక్ రికార్డు నెలకొల్పాలున్నదే లక్ష్యం



చింతపల్లి, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి6 తేది 06-02-2025 గురువారం అభిజిత్ లగ్నంలో సుమారు మధ్యాహ్నం 12.30 ని.లకు లలితా సహస్రనామ శతకోటి పారాయణ మహా యజ్ఞం సాయి సన్నిధి ట్రస్ట్ చైర్మన్ మంచి కంటి ధనంజయ ఆధ్వర్యంలో గురువారం ప్రారంభించడం జరిగింది.చింతపల్లి సాయిసన్నిధిలో ఉన్న సాయికృష్ణ గోకులంలో సిద్ధయోగి శ్రీ శ్రీ శ్రీ కృపానిధీ గురు మహారాజ్ (పీఠాధిపతులు) శ్రీ సామ్రాజ్యలక్ష్మీ మహాసంస్థానం, బెంగళూర్ పారాయణం ప్రారంభించడం జరిగింది. ఈ పరాయణం 06-02-2025 గురువారం నుండి 05-02-2026 గురువారం వరకు ఒక సంవత్సరం రోజులు. రోజూ లక్షలాది భక్తులు లలితా సహస్రనామ పారాయణ చేసి గిన్నిస్ బుక్ రికార్డు స్థాపించాలన్నారు. ప్రస్తుత పరిస్థితులలో హిందువులలో సమైక్య భావన, భారతదేశం విశ్వ గురువు కావాలనే లక్ష్యంతో సనాతన ధర్మ ప్రచారం చేస్తూ అఖిలాండకోటి బ్రహ్మాండనాయకి శ్రీ సామ్రాజ్యలక్ష్మీ దేవాలయ నిర్మాణం చేస్తున్న సిద్ధయోగి శ్రీ కృపానిధి మహారాజ్ ఈ మహాయజ్ఞం విశ్వకళ్యాణం కోసం సంకల్పించారు.

మొబైల్ ద్వారా, లాప్ టాప్, కంప్యూటర్ ద్వారా మీ వాయిస్ రికార్డు చేసుకొనవచ్చును. ఈ కార్యక్రమములో పాల్గొన్న వారందరి వాయిస్ రికార్డు చేసి శతకోటి పారాయణ అనంతరం 2026 మాఘమాసంలో లోకకళ్యాణం కోసం 1008 హెరీమగుండాలతో శ్రీ సామ్రాజ్య లక్ష్మీ మహాయాగము నిర్వహించబడును. ఆరోజున ఇందులో పారాయణ చేసిన అందరి వాయిస్ లు నాసా వారి సహకారంతో విశ్వంలో విడుదల చేయబడతాయి. వివరాలు 2025 విజయదశమి రోజు తెలియచేయడం జరుగుతుంది.





ప్రపంచంలో ఎక్కడి వారైనా ఏ భాష వారైనా స్త్రీ పురుష బేధం లేకుండా అన్ని వయస్సుల వారు ఈ కార్యక్రమంలో పాల్గొన వచ్చును. ఆసక్తి గలవారు గూగుల్ యాప్ డౌన్లోడ్ చేసుకొని ఆప్ ద్వారా పారాయణ రికార్డు చేసుకొనవలెనని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన కార్యదర్శి కొమిరిశెట్టి వెంకటయ్య కోశాధికారి కృష్ణయ్య, కుంభం పుల్లారెడ్డి, తడకమల్ల శ్రీనివాస్, తేరడిపల్లి రాములు, బలసాని సత్యనారాయణ, వేద పండితులు తదితర భక్తులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలతోనే అభివృద్ధి సాధ్యం

-తక్కలపల్లిలో 4 సంక్షేమ పథకాలు అమలు
-ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం
-బిజెపి, బిఆర్ఎస్ నాయకుల మాటలు నమ్మొద్దు
-మాజీ ఎంపిటిసి గడల మాధవి మల్లేష్



యాచారం సూర్య న్యూస్ ( ఫిబ్రవరి 06): తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ సంక్షేమ పథకాలతోనే అభివృద్ధి సాధ్యమని మాజీ ఎంపిటిసి గడల మాధవి మల్లేష్ అన్నారు. గురువారం మండల పరిధిలో తక్కలపల్లిలో కాంగ్రెస్ ప్రభుత్వం నాలుగు సంక్షేమ పథకాలు అమలు అమలు చేయడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే రంగారెడ్డి చిత్రపటాలకు గ్రామ మహిళలు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాలాభిషేకం చేశారు. ఆ గ్రామంలో 109 ఇందిరమ్మ ఇండ్లు, 107 రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 93, రైతు భరోసా 764 మందికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేసిందన్నారు. అర్హులైన పేద ప్రజలు దరఖాస్తు చేసుకునేవారు, దరఖాస్తులు చేసుకోవాలని గ్రామ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సూచించారు. గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పరిపాలనలో ప్రజలకు ఏం చేసిందో చెప్పాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సవాలు విసిరారు. కేంద్ర ప్రభుత్వం మోడీ తక్కల్లపల్లి గ్రామానికి ఎన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలు తెచ్చారో , గ్రామాభివృద్ధికి ఎన్ని నిధులు తెచ్చారో చర్చకు రావాలని సవాలు విసిరారు. ఒక సంవత్సర కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఆరు గ్యారంటీలు ఇచ్చిన మాటను నిలబెట్టుకునే సత్తా ఉందన్నారు. బిజెపి, బిఆర్ఎస్ నాయకుల మాటలు నమ్మొద్దు అని ప్రశ్నించారు. రైతులకు రైతు భరోసా రైతుల ఖాతాలో జమ చేయడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కోరే జగదీష్ రావు, గ్రామ శాఖ అధ్యక్షులు మద్దెల వెంకటేష్, మండల మహిళా అధ్యక్షురాలు తీగల నందిని శ్రీనివాస్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కాంటే కార్ తులసి కుమార్, కంబాలపల్లి అరుణ్ కుమార్, సీనియర్ నాయకులు రామాచారి, కంబాలపల్లి బుచ్చయ్య, జిట్టే రాములు, గ్రామ యూత్ అధ్యక్షులు మల్కాపురం కృష్ణ, కుందవరం మైపాల్ రెడ్డి, కాశమల్ల సురేష్, సత్యం, పంబాలి జంగయ్య, పంబాలి ప్రకాష్, యంజాల తిరుమలరెడ్డి, పట్టం లక్ష్మయ్య, పంబాలి మల్లయ్య, తోకల శంకరయ్య, కంబాలపల్లి నిర్మల, సంధ్య, యాదమ్మ, జంగమ్మ, మంజుల, రాజు తదితరులు పాల్గొన్నారు.

సాయి సూర్య
తెలుగు దిన పత్రిక
శుక్రవారం 07
ఫిబ్రవరి 2025

# బడ్జెట్ కు వ్యతిరేకంగా ఈనెల 10న ఇందిరాపార్క్ వద్ద జరుగు ధర్నాను జయప్రదం చేయండి

చండూర్ ఫిబ్రవరి 6 (సూర్య టుడే):
కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్న మోడీ విధానాలను నిరసిస్తూ వ్యతిరేకంగా ఈ నెల 9న ఇందిరాపార్కు దగ్గర జరుగు ధర్నాను రైతులు కూలీలు అసంఘటిత రంగ కార్మికులు వృత్తిదారులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి కోరారు. గురువారం రోజున , మునుగోడు నియోజక వర్గస్థాయి సిపిఎం ముఖ్య కార్యకర్తల సమావేశం గట్టుప్పల్ మండల కేంద్రంలో, జిల్లా కమిటీ సభ్యుడు కర్నాటి మల్లేశం అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన సందర్భంగా మాట్లాడుతూ కాకులను కొట్టి గద్దలకు వేసే విధంగా 2025 26 బడ్జెట్ ఉందని ఈ బడ్జెట్ వలన పేదలకు ఒరిగింది ఏమీలేదని అన్నారు. మోడీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు డీజిల్ పెట్రోల్ గ్యాస్ లాంటి నిత్యవసర వస్తువుల ధరలు పెంచి పేదల పైన ఆర్థిక భారాలు మోపబడ్డాయని మూడోసారి ఎన్నికైన మోడీ కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేసే పద్ధతుల్లో వివరిస్తున్నాడని అన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకానికి గత సంవత్సరం కేటాయించిన 86 వేల కోట్లు మాత్రమే కేటాయించి 63 వేల కోట్లు ఖర్చు పెట్టడం జరిగింది. రెండున్నర లక్షల కోట్ల అవసరం ఉండగా నామమాత్రపు కేటాయింపులు చేసి వ్యవసాయ కార్మికులకు తీవ్ర అన్యాయం చేశారని విమర్శించారు అదనంగా పెంచలేదు. సంవత్సరానికి 200 పని దినాలు పెంచుతూ రోజుకు కూలి 600 రూపాయల ఇవ్వాలని దేశవ్యాప్త పోరాటాలు చేస్తున్నప్పటికీ పట్టించుకున్న పాపాన పోలేదు. అలాగే పట్టణ ప్రాంతాలలో కూడా పేదలు పెరుగుతున్నారు అందుకని పట్టణ ఉపాధి హామీ పథకాన్ని



ప్రారంభించాలి అనేకసార్లు సూచించాము కానీ ఆ ప్రస్తావనే తేలేదు. అంటే ఈ బడ్జెట్ ద్వారా ఉపాధి హామీ రంగాన్ని ఎంత చిన్నచూపు చూస్తుందో అర్థమైతుంది భవిష్యత్తులో రద్దు చేయబోయే ప్రమాదం కూడా ఉందని అర్థం అవుతున్నద అన్నారు. రైతుల సమస్యల పైన, కనీస మద్దతు ధర పైన ఢిల్లీ సరిహద్దుల్లో రైతులు పోరాటం చేస్తున్నా.. రైతులకు కనీస మద్దతు ధర మర్చిపోయారు. అయినా ప్రధాని గారు ఇది పేదల బడ్జెట్ అని చెప్పటం ఎంత మోసపూరితమైన కుట్రనో అర్థమైతుంది. అంతేకాదు హైదరాబాదు నుండి విజయవాడకు వెళ్లే రైలు సింగిల్ లైన్ కారణంగా నాలుగైదు గంటల సమయం పడుతుంది.
అందుకని అనేక సంవత్సరాలుగా డబల్ ట్రాక్ ఏర్పాటు చేయాలని తెలుగు ప్రజలు కోరుతున్న. ఆ ఊసే బడ్జెట్ లో ఎత్తలేదు. మరి %దీబీ% ఎంపీ ఏం చేస్తున్నారో..! ఆత్మ విమర్శ చేసుకోవాలి. మరి ఇది పేదల బడ్జెట్ ఎట్లా అవుతుంది ? అని ప్రధాన మంత్రి ని, నిర్మల సీతారామన్ ని ప్రశ్నించారు, ఈ బడ్జెట్ కార్పొరేట్ సంస్థలకు మోకరిల్లే బడ్జెట్ లా ఉన్నదని విమర్శించారు. విద్యా వైద్యాన్ని విస్మరించారు. బీహార్ కు సంబంధించిన బడ్జెట్ లాగా ఉంది. ఎందుకంటే బీహార్ ఆంధ్రప్రదేశ్ మద్దతోనే నరేంద్ర మోడీ ప్రధానమంత్రిగా కొనసాగుతున్నారు. కనుక ఈ బడ్జెట్ బిజెపి రాజకీయ ప్రయోజన, కోసం పెట్టిన బడ్జెట్ అని విమర్శించారు ఈ బడ్జెట్ను వ్యతిరేకించాలని ప్రజలకు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. కేంద్ర బడ్జెట్ కు వ్యతిరేకంగా ఈనెల 19న ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఇందిరాపార్కు వద్ద జరుగు ధర్నాలు పెద్ద ఎత్తున రైతులు కూలీలు కార్మికులు యువతీ యువకులు మహిళలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండా శ్రీశైలం,
పాలడుగు నాగార్జున, నాంపల్లి మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి, మునుగోడు మండల కార్యదర్శి సాగర్ల మల్లేశం, మర్రిగూడ మండల కార్యదర్శి, ఏర్పుల యాదయ్య, చండూరు మండల కార్యదర్శి జేరిపోతుల ధనంజయ, ప్రజా సంఘాల నాయ కులు వరికుపుల ముత్యాలు, కట్ట లింగస్వామి, లక్ష్మి, కర్నాటి సుధాకర్, కర్నాటి వెంకటేశం, కకునూరి నగేష్, పెద్దగోని నరసింహ, శ్రీనివాస్, శ్రీశైలం, ఖమ్మం రాములు, తదితరులు పాల్గొన్నారు.

# నల్లగొండ జిల్లా ఎస్పీ శ్రీ శరత్ చంద్ర పవర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు మిషన్ పరివర్తన యువతేజం కబడ్డీ పోటీలు



కొండమల్లేపల్లి సాయి సూర్య న్యూస్ టుడే ఫిబ్రవరి 6
నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు విషయం పరివర్తన యువత ఇచ్చిన కబడ్డీ పోటీల కార్యక్రమంలో భాగంగా ఈరోజు కొండమల్లేపల్లి మండల కేంద్రంలో కబడ్డీ పోటీలు నిర్వహించడం జరిగింది. ఇట్టి పోటీలను స్థానిక జడ్.పి.హెచ్.ఎస్ కొండమల్లపల్లి లో జరపగా మొదటి బహుమతిగా గౌరిగుంట తండా చెందిన క్రీడాకారులు మరియు ద్వితీయ బహుమతిగా గుడి తొండ కు చెందిన యువకులు గెలుపొందినారు ఇట్టి కార్యక్రమంలో కొండమల్లేపల్లి సిఐ ధనుంజయ ఎస్సై రామ్మూర్తి ఎంఈఓ నాగేశ్వరరావు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొని క్రీడాకారులు ఉద్దేశించి యువత సక్రమార్గంలో నడవాలని డ్రగ్స్ కు దూరంగా ఉండాలని పోలీసు వారు ఆవశ్యకతను వివరించినారుబడ్జెట్ కు వ్యతిరేకంగా ఈనెల 10న ఇందిరాపార్క్ వద్ద జరుగు ధర్నాను జయప్రదం చేయండి

# పూర్వ విద్యార్థులు ప్రస్తుత పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు 30 వేల స్టడీ మెటీరియల్ పంపిణీ



చండూర్ ఫిబ్రవరి 6 (సూర్య టుడే): జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గట్టుప్పల్ నందు 1996 – 97 బ్యాచ్ పూర్వ విద్యార్థులు, ప్రస్తుత పదవ తరగతి విద్యార్థులకు దాదాపు 30 వేల వ్యయంతో క్విక్ రివ్యూ బుక్స్ ( స్టడీ మెటీరియల్ )ను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ మరియు ఎంఈఓ జే.అమృతా దేవి మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల యొక్క సేవా కార్యక్రమం అభినందనీయం అని తెలుపుతూ, పాఠశాల విద్యార్థులు మంచి మార్కులు పొందడానికి ఈ మెటీరియల్ సహాయకారిగా ఉంటుందని తెలియజేస్తూ, 1996 97 బ్యాచ్ విద్యార్థులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు అయినటువంటి బి.సుభాష్,పి మల్లేష్, ఎన్. రాజు, జి. గణేష్, డి.యాదయ్య, ఎస్. జ్యోతి,మాలతి, పి. వసంత, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# యువత చెడు వ్యసనాల జోలికి వెళ్లొద్దు

**సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి**

**యువత తమ లక్ష్యాల వైపు మొగ్గు చూపాలి**

**శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు**

**ఇబ్రహీంపట్నం ఏసీపీ కేపీవీ రాజు**



యాచారం సూర్య న్యూస్ (, ఫిబ్రవరి 05 ) : యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ, తమ లక్ష్యాల వైపు మొగ్గు చూపాలని ఇబ్రహీంపట్నం ఏసీపీ కేపీవీ రాజు యువతకు సూచించారు. యువత ఈజీ మనీకి అలవాటు పడి బెట్టింగ్, జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని తెలిపారు. గ్రీన్ ఫార్మాసిటీ పోలీస్ స్టేషన్ పరిధిలోని తాడిపర్తి గ్రామంలో చెడు వ్యసనాలపై, డ్రగ్స్, ఆన్ లైన్ గేమ్స్, తదితర అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ రాజు మాట్లాడుతూ... శ్రమించి సాదించాల్సిన విజయాలను మరిచి మత్తు పదార్థాలకు అలవాటు పడి తమ బంగారు జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని చెప్పారు. మండల పరిసరాలల్లో ఎక్కడైనా గంజాయి, డ్రగ్స్, గుడుంబా మరే ఇతర మత్తుకు సంబంధించిన వివరాలు గాని, వాటిని రవాణా చేసే వ్యక్తులు గాని ఉన్నట్టు అనుమానం ఉన్న వెంటనే తమ పరిధిలోని పోలీస్ అధికారులకు గాని, డైల్ 100 కు గాని, జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులకు తెలపాలని పేర్కొన్నారు. యువత సక్రమమైన మార్గంలో నడుచుకోవాలని తెలిపారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. బెట్టింగ్, పేకాటలపై నిఘా ఉంటుందని తెలిపారు. అవాంఛనీయ సంఘటనలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదన్నారు. సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజలకు పోలీస్ వ్యవస్థ అండగా ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రీన్ ఫార్మాసిటీ సీఐ కృష్ణంరాజు, ఎస్ఐ తేజంరెడ్డి, పోలీస్ సిబ్బంది, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఉత్తమ విద్య అందించడమే పి ఆర్ ఆర్ ఫౌండేషన్ లక్ష్యం

**శ్రీ ఆంజనేయ ఇంజనీర్ %డ% డిజైనర్ (హౌస్ ప్లానర్ ) భూతరాజు ధనలక్ష్మి**





చండూర్ ఫిబ్రవరి 6 (సూర్య టుడే):
ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న పేద మధ్యతరగతి బడుగు బలహీనవర్గాల విద్యార్థులకు ఉత్తమమైన విద్యను అందించడమే పిఆర్ఆర్ ఫౌండేషన్ లక్ష్యం అని శ్రీ ఆంజనేయ ఇంజనీర్ %డ% డిజైనర్ ( హౌస్ ప్లానర్) భూతరాజు ధనలక్ష్మి అన్నారు. గురువారం మండల పరిధిలోని బంగారుగడ్డ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూపొందించబడిన లాస్ట్ మినిట్ రివిజన్ బుక్ ల ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా పి ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలు, గురుకుల పాఠశాలలు, ఆదర్శ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి నిపుణుల చేత పదవ తరగతి పరీక్షల కోసం ప్రత్యేకంగా రూపొందింపజేసి ఉచితంగా పంపిణీ చేస్తున్నామన్నారు. ఇంతటి మంచి అవకాశాన్ని విద్యార్థిని విద్యార్థులు ఉపయోగించుకొని మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో హెచ్ ఎం రామలింగయ్య ఉపాధ్యాయులు అరుణ, టి వెంకటేశ్వర్లు, బాబమ్మ తులసి, శోభ ఫౌండేషన్ సభ్యులు ఇరిగి రామకృష్ణ, పల్లె రాజు, పల్లె చరణ్, కొండ్రెడ్డి చింటూ, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ కోసం తమ వంతు గా కృషి చేస్తున్న ప్రతి ఒక్కరి కి అభినందనలు

**చండూర్ మండలం కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు కురుపాటి శేఖర్**



చండూర్ ఫిబ్రవరి 6 (సూర్య టుడే):
ఎస్సీ వర్గీకరణ అసెంబ్లీలో తీర్మానం చేసి అమలు దిశగా అడుగులేస్తున్నందున రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి, నల్లగొండ జిల్లా మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి, ఉత్తంకుమార్ రెడ్డి కి, టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి, ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిప్రీతం కి, క్యాబినెట్ మంత్రులకు శాసనసభ్యులకు అందరికీ హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# ఆర్టిసి బస్సు, బైకు డి వ్యక్తి మృతి

**సీఐ ఏ నరసింహారావు**



యాచారం సూర్య న్యూస్ (ఫిబ్రవరి 06):. యాచారం మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయం ముందు దేవరకొండ ఆర్టిసి బస్సు బైకు ఢీకొని వ్యక్తి మృతి. గురువారం యాచారం సీఐ నరసింహారావు వివరాల ప్రకారం.. నల్లగొండ జిల్లా, దేవరోని తండా గ్రామానికి చెందిన సంతోష్ హైదరాబాదు నుండి తన గ్రామానికి బైకుపై వెళ్తుండగా .. దేవరకొండ నుండి దేవరకొండ ఆర్టిసి బస్సు యాచారం మండల పరిషత్ కార్యాలయం ముందు ఉదయం 7 గంటలకు ఢీకొనగా అతనికి తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే ఆసుపత్రికి తీసుకొని వెళు తుండగా మార్గమధ్యంలో వ్యక్తి మృతి చెందినట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.